# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 2 | సంచిక : 191 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | గురువారం 2 అక్టోబర్ 2025


పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు

**విజయదశమి శుభాకాంక్షలు**

**నేడు విజయదశమి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.**

## పేదలకు అండగా
# కూటమి ప్రభుత్వం

- జగన్ ఓటమితో ఏపీకి స్వాతంత్ర్యం వచ్చింది..
- పని చేయకపోతే ప్రజల ముందే నిలబెడతా.. సీఎం వార్నింగ్
- కూటమి అధికారంలోకి వస్తూనే ఈ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నాం
- 2026 ఆగస్టుకు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభిస్తామని వెల్లడి
- ప్రజలకు కష్టాలు లేని, ఇబ్బందులు లేని సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నాం
- "మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నాం
- ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నా
- అందులో భాగంగా ఈ రోజు మీ గ్రామానికి వచ్చా
- దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయి



**విజయనగరం**

జిల్లాలోని గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామంలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రసంగించారు. ఉత్తరాంధ్రకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం చేపట్టామని తెలిపారు. ఎప్పుడో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును కూడా గత పాలకులు ఆలస్యం చేశారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వస్తూనే ఈ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. 2026 ఆగస్టుకు భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ ప్రాంతానికి పెద్దఎత్తున పరిశ్రమలు వస్తాయని... ప్రతీ నియోజకవర్గంలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. సంక్షేమం ఇవ్వడమే - మిగతా3లో



## రాజమహేంద్రవరం-తిరుపతి విమాన సర్వీసు ప్రారంభం

- ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు
- దేవీ నవరాత్రుల్లో తిరుపతికి విమాన సర్వీసులు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నాం
- దిల్లీ, ముంబయికి ప్రారంభించిన విమాన సర్వీసులు నిండుగా నడుస్తున్నాయి
- భవిష్యత్తులో షిర్డీ, వారణాసి, కొచ్చి తదితర ప్రాంతాలకు సర్వీసులు ప్రారంభిస్తాం

**దిల్లీ**

రాజమహేంద్రవరం నుంచి తిరుపతికి విమాన సర్వీసును పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. దిల్లీలోని రాజీవ్‌గాంధీ భవన్ నుంచి ఎంపీ పురందేశ్వరితో కలిసి వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాజమహేంద్రవరం విమానాశ్రయంలో నిర్వహించిన కార్యక్రమంలో - మిగతా3లో




## మావోయిస్టుల కుట్ర భగ్నం
## భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

- కౌరగుట్ట అడవుల్లో కోబ్రా 208 బెటాలియన్ ఇటీవలి కాలంలో ముమ్మరంగా మావోయిస్టుల కోసం గాలిస్తోంది
- మావోయిస్టులు పెద్ద మొత్తంలో దాచిపెట్టిన పేలుడు పదార్థాలను, రోజువారీ ఉపయోగించే వస్తువుల డంప్‌ను బెటాలియన్ స్వాధీనం

## ఈ యుగంలో జాతీయ చైతన్య సద్గుణ అవతారం సంఘ్

- ప్రత్యేకంగా రూపొందించిన స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను విడుదల
- దేశ ప్రజలకు శుభాకాంక్షలు..
- విజయ దశమి అనే గొప్ప పండగను జరుపుకోబోతున్నాం
- ఈ ఏడాది విజయ దశమి నుంచి 2026 విజయదశమి వరకు సంఘ్ శతాబ్దిని జరుపుతుంది
- సంస్థ శతాబ్ది ఉత్సవాలను వీక్షించే అదృష్టం మాకు కలిగింది




# జైలులో నన్ను టెర్రరిస్టులా ట్రీట్ చేశారు

- 'అక్రమ కేసులతో నేను అధైర్యపడను.
- టీడీపీ ప్రభుత్వం నాపై తప్పుడు కేసులు పెట్టింది
- వేధించడానికే నాపై కేసులు పెట్టారు
- ఇలా అక్రమ కేసులు పెట్టి సాధించింది ఏంటి?.. పైశాచిక ఆనందం తప్ప మరేమీ లేదు.
- కష్ట కాలంలో తనకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు

**తిరుపతి**

టీడీపీ ప్రభుత్వంలో అక్రమ కేసులతో తాను భయపడే ప్రసక్తే లేదన్నారు వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి కష్ట కాలంలో తనకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. జైలులో తనను టెర్రరిస్టు మాదిరిగా ట్రీట్ చేశారు అంటూ సంచలన విషయాలను వెల్లడించారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి తాజాగా తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ.. 'అక్రమ కేసులతో నేను అధైర్యపడను. టీడీపీ ప్రభుత్వం నాపై తప్పుడు కేసులు పెట్టింది. వేధించడానికే నాపై - మిగతా3లో





## కరూర్ తొక్కిసలాట.. టీవీకే అధినేత విజయ్ కీలక నిర్ణయం

- ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల పర్యటనను రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- టీవీకే పార్టీ రాష్ట్రవ్యాప్త ఎన్నికల ప్రచారాన్ని రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు నిర్ణయం
- అసెంబ్లీ ఎన్నికలపై పార్టీ భవిష్యత్ కార్యచరణకు సంబంధించిన వివరాలను త్వరలో ప్రకటిస్తాం'


## మండలిలో బలం కోసం
# కసరత్తు




- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలాన్ని కూడా తీసుకొని గట్టిగానే పోరాడుతోంది.
- ఏపీ శాసనసభలో ఆ పార్టీకి సంఖ్యా బలం తక్కువ
- కానీ శాసనమండలి వేదికగా ప్రభుత్వ నిర్ణయాలను తప్పుపడుతోంది.
- ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులను అడ్డుకుంటుంది

**విజయవాడ**

ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలాన్ని కూడా తీసుకొని గట్టిగానే పోరాడుతోంది. ఏపీ శాసనసభలో ఆ పార్టీకి సంఖ్యా బలం తక్కువ. కానీ శాసనమండలి వేదికగా ప్రభుత్వ - మిగతా3లో



## డబ్బు, ఆహారం ఇస్తాం కోర్కెలు తీర్చండి

- గాజాలో యుద్ధం మాటున చీకటి కోణం
- లైంగిక దోపిడీకి గురవుతున్న మహిళలు
- ఓ వైపు బాంబుల మోత.. మరోవైపు ఆకలి కేకలు
- యుద్ధం మాటున ఎన్నో ఆకృత్యాలు, అఘాయిత్యాలు

## స్మార్ట్ సిటీల నిర్మాణం కోసం దక్షిణ కొరియాలో మంత్రుల పర్యటన

స్మార్ట్ లైఫ్ వీక్ ఎక్స్ పోను సందర్శించిన మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు



# ఈ యుగంలో జాతీయ చైతన్య సద్గుణ అవతారం సంఘ్

న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో బుధవారం జరిగిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా రూపొందించిన స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది విజయ దశమి నుంచి 2026 విజయదశమి వరకు సంఘ్ శతాబ్దిని జరుపుంటుందని.. సంస్థ శతాబ్ది ఉత్సవాలను వీక్షించే అదృష్టం మాకు కలిగిందన్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ స్వచ్ఛంద సేవలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలీరామ్ హెడ్గేవార్‌కు నివాళు లర్పించారు. విజయదశమి సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రేపు విజయ దశమి అనే గొప్ప పండగను జరుపుకోబోతున్నామని.. అన్యాయంపై న్యాయం విజయం, అసత్యంపై సత్యం, చీకటిపై వెలుగు సాధించిన విషయంగా పేర్కొన్నారు. వందేళ్ల కిందట ఇంత గొప్ప పండుగ సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపన యాదృచ్ఛికం కాదన్నారు. ఇది వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం పునరుజ్జీవనం, ఆ యుగం సవాళ్లను ఎదుర్కోవడానికి ఎప్పటికప్పుడు కొత్త అవతారాల్లో జాతీయ చైతన్యం వ్యక్తమవుతుందని.. ఈ యుగంలో సంఘ్




శాశ్వతమైన జాతీయ చైతన్యం సద్గుణ అవతారమన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ తన అద్భుతమన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ నేడు భారత ప్రభుత్వం ప్రత్యేకంగా పోస్టల్ స్టాంప్, స్మారక నాణేలను విడుదల చేసిందన్నారు. వాటి ప్రత్యేకతను వివరిస్తూ.. రూ.100 నాణెం ఒక వైపు జాతీయ చిహ్నం, మరొక వైపు వరద ముద్రలో సింహంతో కూడిన భరతమాత చిత్రం ఉందని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో భారత మాత చిత్రం భారత కరెన్సీపై కనిపించడం ఇదే మొదటిసారి కావొచ్చన్నారు. ఈ నాణెంపై ఆర్‌ఎస్‌ఎస్ నినాదం 'రాష్ట్రే స్వాహా, ఇదం రాష్ట్రాయ ఇదం న మమ' కూడా ఉందన్నారు. సంఘ్ గురించి మాట్లాడుతూ.. సాధారణ ప్రజలంతా కలిసి వచ్చి అసాధారణమైన, అపూర్వమైన పని చేస్తారన్నారు. నేటికీ సంఘ్ శాఖల్లో వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అందమైన ప్రక్రియను చూస్తున్నామన్నారు. సంఘ్ శాఖా మైదానం ఒక స్ఫూర్తిదాయకమైన భూమి, ఇక్కడ స్వచ్ఛంద సేవకుడు అహం నుంచి స్వయం వరకు ప్రయాణం ప్రారంభిస్తాడని.. సంఘ్ శాఖలు వ్యక్తిత్వ వికాసానికి త్యాగపూరిత వేదికలని పేర్కొన్నారు. సంఘ్‌పై జరిగిన కుట్రలను కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. స్వాతంత్ర్యం తర్వాత సంఘ్‌ను అణిచివేయడానికి ఎలా ప్రయత్నాలు జరిగాయో మనం చూశామని.. ప్రధాన స్రవంతిలోకి రాకుండా నిరోధించడానికి లెక్కలేనన్ని కుట్రలు జరిగాయన్నారు. పరమ పూజ్య గురూజీని తప్పుడు కేసులో ఇరికించారని.. జైలుకు కూడా పంపారన్నారు. 'కొన్నిసార్లు నాలుక దంతాల కింద నొక్కినప్పుడు, అది నలిగిపోతుంది. కానీ, మనం దంతాలు విరగ్గొట్టకోము. ఎందుకంటే దంతాలు మనవే. నాలుక కూడా మనదే' అన్నారు. సంఘ్ ప్రారంభం నుంచి దేశభక్తి, సేవకు పర్యాయపదమని.. విభజన బాధ లక్షలాది కుటుంబాలను నిరాశ్రయులను చేసినప్పుడు, స్వచ్ఛంద సేవకులు శరణార్థులకు సేవ చేవారన్నారు.

## పండగ వేళ గుడ్‌న్యూస్ చెప్పనున్న కేంద్రం..

# ఉద్యోగులకు డీఏ పెంపు?

పండగ వేళ కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పనున్నట్లు తెలుస్తోంది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) సరవణ చేయనున్నట్లు తెలిసింది. నేడు ప్రధాని అధ్యక్షతన జరిగే సమావేశంలో కేంద్ర మంత్రివర్గం దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా తెలిపాయి. మంత్రివర్గం ఆమోదం తర్వాత సవరించిన డీఏ జులై 1 నుంచే అమల్లోకి రానుంది. ప్రభుత్వ నిర్ణయంతో దాదాపు కోటి మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం లభించనుంది. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జులైల్లో జరగాల్సి



ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జులై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. ఈ ఏడాది మార్చిలో 2శాతం పెంచింది. దీంతో డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. ఇప్పుడు ఎంత మేర పెంచుతారన్నదానిపై క్లారిటీ లేదు. గతేడాది అక్టోబర్‌లో మాత్రం దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

# డబ్బు, ఆహారం ఇస్తాం కోర్కెలు తీర్చండి

గాజాలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం రెండేళ్లుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ యుద్ధంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. యుద్ధంతో తల్లడిల్లుతున్న గాజాలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ ఆకలి కేకలు రోజురోజుకూ మిన్నంటుతున్నాయి. సంపూర్ణంగా గాజా మొత్తం కరవు పరిస్థితి ఏర్పడింది. ఆహారం దొరక్క గాజా వాసులు ఆకలితో అల్లాడిపోతున్నారు. కొన్ని దేశాలు గాజాపై ఆహారం జార విడుస్తున్నా అది అందరికీ అంగట్లేదు. చాలా మంది ఆకలికి అలమటిస్తున్నారు. దీంతో కుటుంబం కడుపు నింపేందుకు మహిళలు తమ శరీరాలను తాకట్టుపెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. ఓ వైపు బాంబుల మోత.. మరోవైపు ఆకలి కేలకలు.. గాజాలో మరో చీకటి కోణం తాజాగా వెలుగులోకి వచ్చింది. యుద్ధం మాటున ఎన్నో ఆకృత్యాలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మహిళలను ఆహారం కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు దర్జాగా బతికిన కుటుంబాలు సైతం ఆహారం కోసం రోడ్డుపై ఆర్తనాదాలు చేస్తున్నాయి. దీంతో ఐక్యరాజ్యసమితితోపాటూ పలు స్వచ్ఛంద సంస్థలు గాజాలో మానవతా సాయం అందిస్తున్నాయి. సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ పౌరులకు ఆహారం, దుస్తులు, మెడిసిన్స్ సరఫరా చేస్తున్నాయి. అయితే, మానవతా సాయం



చేసేందుకు వచ్చిన కొందరు వేధింపులకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. యుద్ధం మాటున అనేక మంది మహిళలు లైంగిక దోపిడీకి గురవుతున్నారు. డబ్బు, ఉద్యోగం, ఆహారం ఇస్తాం.. అందుకు బదులుగా తమ కోర్కెలు తీర్చాలంటూ అక్కడి మహిళల్ని వేధిస్తున్నట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థ చేసిన సర్వేలో వెల్లడైంది. చాలా మంది మహిళలు తమ పట్ల హ్యూమానిటేరియన్ ఎయిడ్ వర్కర్లు చేస్తున్న వేధింపులను బయటపెట్టారు. 'వారాల తరబడి నా ఆరుగురు పిల్లలకు కడుపు నిండా ఆహారం పెట్టలేక పోయాను. అదే సమయంలో ఓ వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని నన్ను నమ్మించాడు. దీంతో అతడిని నమ్మి వెళ్తే నన్ను ఓ ఖాళీ అపార్ట్‌మెంట్‌కు తీసుకెళ్లాడు. అక్కడ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. గట్టిగా నిలదీయగా కొంత డబ్బు, ఆహారం ఇచ్చాడు. జాబ్ మాత్రం ఇవ్వలేదు' అంటూ ఓ మహిళ తనకు ఎదురైన అనుభవాన్ని సదరు మీడియా సంస్థతో పంచుకుంది. ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఇంటర్వ్యూకి పిలిచి లోదుస్తులపై పశ్నలు వేసినట్లు మరో మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. అంతటితో ఆగని ఆ వ్యక్తి.. ఆమెను బలవంతం చేయబోయాడు. దీంతో పై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సదరు మహిళ తెలిపింది. అయినా లాభం లేదని పేర్కొంది. ఇలా ఈ రెండేండ్ల యుద్ధంలో ఎన్నో అఘాయిత్యాలు గాజాలో చోటు చేసుకున్నాయి. మహిళలకు ఉద్యోగం, ఆహారం, డబ్బు ఆశజూపి యూఎన్‌ఆర్‌డబ్ల్యూఏ ఉద్యోగులు, సిబ్బంది ఎన్నో అకృత్యాలకు పాల్పడుతున్నారు. లైంగిక వేధింపుల నుంచి రక్షించే పెసా (%ూజుూూ%) వింగ్‌కు గతేడాది 18 ఫిర్యాదులు వచ్చాయి. అయితే, అవన్నీ చిన్నచిన్న కేసులే అని కొట్టిపారేశారు. అయితే, బయటకు రాని వాళ్లు వందల్లోనే ఉంటారని అంచనా. చాలా మంది మహిళలు లైంగిక దోపిడీకి గురై గర్భం దాల్చినట్లు కూడా గాజాలోని వైద్యులు చెబుతుండటం అక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది. యుద్ధం ఆగి శాంతి నెలకొంటే తప్ప మహిళలపై ఈ అఘాయిత్యాలు ఆగేలాలేవు.

# ట్రంప్ పుణ్యమాని.. అమెరికాకు భారీ నష్టం తప్పదా?

**వాషింగ్టన్:** కీలకమైన బిల్లులకు ఆమోదం లభించకపోవడంతో అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌ను ఎదుర్కొంటోంది. మంగళవారం అర్ధరాత్రి దాకా కీలకమైన నిధుల బిల్లు విషయంలో సెనేట్‌లో హైడ్రామా నడిచింది. రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీల మధ్య ఎంతకీ పొంతన కుదరలేదు. దీంతో, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌లోకి వెళ్లింది. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం మొదలుకాగానే (భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 9.30కి) ఈ ప్రక్రియ ప్రారంభమైంది. అయితే, అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేము. 2018-19 మధ్య దాదాపు 35 రోజుల పాటు మూతపడింది. నాడు ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నారు. అమెరికా చరిత్రలోనే అది సుదీర్ఘమైన షట్‌డౌన్‌గా నిలిచింది. ఇక, ఈసారి షట్‌డౌన్ ఎన్ని రోజులు కొనసాగనుంది అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది. ఈ షట్‌డౌన్ కారణంగా అమెరికా తీవ్రంగా ప్రభావితం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**గత షట్‌డౌన్ (2018-19) నష్టం..**

35 రోజుల పాటు కొనసాగిన ఈ షట్‌డౌన్ అమెరికా చరిత్రలోనే అత్యంత దీర్ఘమైనది. అంచనా ప్రకారం.. 11 బిలియన్ డాలర్ల మేరకు అమెరికా ఆర్థిక వ్యవస్థకు తాత్కాలిక నష్టం వాటిల్లింది. ఇందులో 3 బిలియన్ డాలర్ల మేరకు జీడీపీ స్థిరంగా కోల్పోయింది. అంటే తిరిగి పొందలేని నష్టం ఇది. దీంతో.. 8,00,000 ప్రభుత్వ ఉద్యోగులు జీతం లేకుండా సెలవులోకి వెళ్లారు.

**భారీ నష్టం తప్పదా?..**




ప్రస్తుత షట్‌డౌన్ (2025) నష్టం అంచనా ప్రకారం.. దాదాపు 1,00,000 మంది ఫెడరల్ ఉద్యోగులు రేపటికి రాజీనామా చేయవచ్చని అంచనా ఉంది. దీంతో, 85% నష్టం వాటిల్లే అవకాశం ఉందని తాజా అంచనాలు సూచిస్తున్నాయి. పాస్‌పోర్ట్, వీసా, పబ్లిక్ మీడియా, ఆరోగ్య బీమా సబ్సిడీలు వంటి సేవలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఫెడరల్ కాంట్రాక్టర్లు, చిన్న వ్యాపారాలు, పరిశోధన సంస్థలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవచ్చు. జీడీపీ, ఉద్యోగ గణాంకాలు, ద్రవ్యోల్బణ సూచికలు వంటి కీలక డేటా సేకరణలు నిలిపివేయబడతాయి. దీని వల్ల మార్కెట్‌లలో అనిశ్చితి పెరుగుతుంది. దీంతో, ఎంత మేరకు నష్టం వాటిల్లుతుందో అనే ఆందోళన అమెరికన్లలో నెలకొంది. గతంలో.. అమెరికా 1981 నుంచి ఇప్పటివరకు 15 సార్లు షట్‌డౌన్‌ను ఎదుర్కొంది(అన్నీ తక్కువ రోజుల వ్యవధిలోనే). 2018లో మాత్రం ట్రంప్ హయాంలో బోర్డర్ వాల్ డిమాండ్ కారణంగా 35 రోజుల షట్‌డౌన్ జరిగింది.. అమెరికా చరిత్రలో ఇప్పటిదాకా అయితే ఇది ఎక్కువ రోజులు. ఇదిలా ఉండగా.. గత ఆరు సంవత్సరాల్లో ఫెడరల్ ప్రభుత్వం షట్‌డౌన్ కావడం ఇదే ప్రథమం.

**ఎందుకీ షట్‌డౌన్?**


ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న అమెరికా ఫెడరల్ ప్రభుత్వం కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభిస్తుంది. ప్రభుత్వం నడవడానికి అవసరమైన నిధులు కాంగ్రెస్ ద్వారా ఆమోదించాలి. ఈ సంవత్సరం, రిపబ్లికన్లు తాత్కాలిక నిధుల బిల్లును ప్రవేశపెట్టారు, కానీ డెమొక్రాట్లు ఆరోగ్య బీమా సబ్సిడీల పొడిగింపును కోరారు. రిపబ్లికన్లేమో ఆ ఆరోగ్య బీమా అంశాన్ని బడ్జెట్ చర్చల నుంచి వేరుగా చర్చించాలని అన్నారు. దీంతో తాత్కాలిక నిధుల బిల్లు ఆమోదం పొంద లేదు. ఫలితంగా.. ప్రభుత్వం నిధుల్లేకుండా నిలిచిపోయింది. ఈ క్రమంలో.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ వివాదాన్ని మరింత ఉద్రిక్తంగా మార్చారు. "షట్‌డౌన్ వస్తే, ఉద్యోగాల తొలగింపులు జరుగుతాయి. వాళ్లు డెమొక్రాట్లు అవుతారు" అంటూ ఆయన హెచ్చరించారు ఆ వెంటనే వైట్‌హౌస్ వర్గాలు ఫెడరల్ ఏజెన్సీలకు షట్‌డౌన్ ప్రణాళికలు అమలు చేయమని ఆదేశించాయి. సాధారణంగా నిధుల బిల్లు ఆమోదం పొందకపోతే.. ప్రభుత్వం వద్ద ఖర్చు చేయడానికి అధికారిక నిధులు ఉండవు. అప్పుడు షట్‌డౌన్ ఏర్పడుతుంది. షట్‌డౌన్ అనేది ప్రభుత్వ నిధుల కొరత వల్ల తాత్కాలికంగా సేవలు నిలిపివేయాల్సిన పరిస్థితి. ఇది ప్రజలపై, ఆర్థిక వ్యవస్థపై, అంతర్జాతీయ సంబంధాలపై కూడా ప్రభావం చూపుతుంది.

## రక్షణరంగం అభివృద్ధికి వినూత్న వ్యవస్థ



భారత రక్షణరంగంలో పరిశోధనను, అభివృద్ధిని బలోపేతం చేయడానికి వినూత్న వ్యవస్థను వృద్ధిచేస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. 'డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ 278వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత యుద్ధాల్లో ఆధునిక సాంకేతికత బాగా పెరిగిందని, ఇది మనకు ఆందోళన కలిగించే విషయమని వ్యాఖ్యానించారు. కొత్తగా వస్తున్న సాంకేతికతలు ఏళ్లుగా జరిగిన పరిశోధన, అభివృద్ధి ఆధారంగా రూపొందించినవని రాజ్‌నాథ్ చెప్పారు. ఆ సాంకేతికతలను మనం కూడా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన చుట్టూ ఉన్న పరిస్థితులు మారిపోతున్నాయని, భద్రతా అవసరాలు పెరిగిపోయాయని వ్యాఖ్యానించారు. అందుకే రక్షణ బడ్జెట్ కూడా ఏటా పెరుగుతుందని అన్నారు. బడ్జెట్ పెరుగుదలతో దాన్ని తెలివిగా ఉపయోగించాల్సిన బాధ్యత రెట్టింపు అయ్యిందన్నారు. రక్షణరంగంలో సాంకేతిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రక్షణ మంత్రి చెప్పారు. మన సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు నిధులు పెంచుతున్నట్లు తెలిపారు.

## మావోయిస్టుల కుట్ర భగ్నం
## భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం




**బీజాపూర్:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలు మావోయిస్టుల కుట్రను భగ్నం చేయడంలో విజయం సాధించాయి. పామెడ్ ప్రాంతంలోని కౌరగుట్ట అడవుల్లో కోబ్రా 208 బెటాలియన్ ఇటీవలి కాలంలో ముమ్మరంగా మావోయిస్టుల కోసం గాలిస్తోంది. ఈ నేపథ్యంలో మావోయిస్టులు పెద్ద మొత్తంలో దాచిపెట్టిన పేలుడు పదార్థాలను, రోజువారీ ఉపయోగించే వస్తువుల డంప్‌ను బెటాలియన్ స్వాధీనం చేసుకుంది. ఈ పేలుడు పదార్థాలను కోబ్రా 208 బెటాలియన్ కాంచల్ గ్రామ అడవుల్లోని ఒక గొయ్యిలో కనుగొంది. ఈ పేలుడు పదార్థాలను మావోయిస్టులు ఏదో భారీ కుట్ర కోసం సేకరించారని భద్రతా దళాలు భావిస్తున్నాయి. కోబ్రా 208 బెటాలియన్ సకాలంలో అప్రమత్తం కావడంతో మావోయిస్టుల కుట్ర విఫలమయ్యిందని 'హరిభూమి' తన కథనంలో పేర్కొంది. నక్సలైట్ల స్థావరం నుండి భద్రతా దళాలు.. గన్ పౌడర్, బీజీఎల్ సెల్స్, కార్డెక్స్ వైర్, బీజీఎల్ రౌండ్లు, ఆర్డీఎక్స్, ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, నాన్ ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, బాణసంచా, బారెల్స్‌లో ఉపయోగించే ఇనుప రాడ్‌లు, ఇంప్రూవైజ్డ్ గ్రెనేడ్‌లు, క్రిస్టల్ షుగర్, రైఫిల్ బోనెట్‌లు, ఇనుప పటకారు, ఇనుప రాడ్‌లు, ఇనుప కట్టర్లు, బ్యాటరీలు, సోలార్ ఇన్వర్టర్లు, లిథియం బ్యాటరీలు, స్ప్రూల్ వైర్లు రాగి వైర్లను స్వాధీనం చేసుకున్నాయి.

## కరూర్ తొక్కిసలాట..
## టీవీకే అధినేత విజయ్ కీలక నిర్ణయం

**చెన్నై:** కరూర్ ర్యాలీ దుర్ఘటనతో సినీ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల పర్యటనను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. గత శనివారం సాయంత్రం తమిళనాడులోని కరూర్‌లో విజయ్ నిర్వహించిన మీట్ ద పీపుల్ ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో విజయ్‌పై రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమైన నేపథ్యంలో విజయ్ తన టీవీకే పార్టీ రాష్ట్రవ్యాప్త ఎన్నికల ప్రచారాన్ని రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు టీవీకే తన అధికారిక 'ఎక్స్' వేదికగా విజయ్ పర్యటనను నిలిపివేస్తున్నట్లు ట్వీట్ చేసింది. 'మా ప్రియమైన వారిని కోల్పోయినందుకు మేము బాధలో ఉన్న ఈ పరిస్థితిలో రాబోయే రెండు వారాల పాటు బహిరంగ సభలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నాం' అని ట్వీట్‌లో పేర్కొంది. పార్టీ అధినేత విజయ్ ఆదేశాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్వీట్‌లో వెల్లడించింది. అసెంబ్లీ ఎన్నికలపై పార్టీ భవిష్యత్ కార్యచరణకు సంబంధించిన వివరాలను త్వరలో ప్రకటిస్తాం'అని తెలిపింది.



## ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):

సిఎస్పురం పట్టణంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సిఎస్పురం మండల సింగల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి మరియు విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి అనేది సత్యం, ధర్మం, న్యాయం చెడుపై సాధించే విజయానికి ప్రతీక. అత్యంత భక్తిశ్రద్ధలతో దుర్గామాతను పూజిస్తారు మంచి దుష్టశక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ విజయదశమి పండుగ ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, సుభిక్షం నింపాలని, అమ్మవారి దీవెనలు ఆశీస్సులు ప్రజలందరికీ సుఖ సంతోషాలతో ఉండాలని విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు



# ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ రీ సర్వేకు రైతులు సహకరించాలి



చింతలపూడి తహశీల్దార్ స్లీవరాజు.

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఐదు గ్రామాల్లో రీ సర్వే నిర్వహిస్తున్నట్టు బుధవారం చింతలపూడి తాహశీల్దార్ అన్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చింతలపూడి మండలంలో మొత్తం 38 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, ఇప్పటివరకు 7 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని, ఈరోజు ఐదు గ్రామాల్లో అనగా నామవరం, పొనుకుమాడు, వెంకటాపురం, వెంకటాద్రి గూడెం గ్రామాల్లో ప్రభుత్వం జరిపిన రీ సర్వేలో గ్రామాల రైతు వారి భూములు కూడా రీ సర్వే పూర్తి చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించిందని, పై గ్రామాల్లో ఈరోజు నుంచి గ్రామసభలు జరుగుతున్నాయని, ఈరోజు నాలుగు బృందాలుగా విడిపోయి ఆయా గ్రామాల్లో సర్వేయర్లు, వీఆర్వోల ద్వారా గ్రామ సభలు ఏర్పాటు చేసి వీటి ద్వారా రీ సర్వే చేయు విధానంపై అధికారులు రైతులకు తెలియజేస్తున్నారు. అధికారులు ప్రతి రైతు ల భూములు రీ సర్వే నిర్వహించి ఒకరోజు ముందు రైతులకు నోటీసు ఇస్తారని రైతుల భూమికి సంబంధించిన వారి హక్కు పత్రాలను సర్వేకు హాజరయ్యే ముందు పత్రాలు కలిగి ఉండాలని పత్రాలు చూపించిన ఎడల సర్వే చేసి రెవెన్యూ రికార్డులను మార్పు చేస్తారని వారన్నారు.అదేవిధంగా చింతలపూడి మండలంలో రేషన్ స్మార్ట్ కార్డులు వివిధ గ్రామాలకు సంబంధించిన సుమారు 2500 స్మార్ట్ కార్డులు ఉన్నాయని, మీ ఏరియా వీఆర్వో ని మరియు సంబంధిత రేషన్ ఎవరిది డీలర్లను గాని సంప్రదించి మీ స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకువచ్చని, అలాగే 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ చేయవలసిందిగా భారత ఎన్నికల కమిషనర్ ఆదేశాలు ఇచ్చారని, బూత్ అధికారులు అందరూ 2002 సంవత్సరం ఓటర్ లిస్ట్ ను 2025 ఓటర్ లిస్ట్ కు మ్యాపింగ్ చేస్తున్నారు, కాబట్టి మండలంలోని ఓటర్లు అందరూ సహకరించాలని ఆయన అన్నారు. అలాగే రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న మధ్యవర్తులను సంప్రదించకుండా నేరుగా వచ్చి తాహశీల్దార్ వారిని సంప్రదించవచ్చునని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కె. దర్శన్ రీసర్వే డిటి డి. సంధ్య కుమారి మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్ ను ఆవిష్కరించిన వైసిపి బాలాయపల్లి మండల అధ్యక్షులు వెందోటి.కార్తీక్ రెడ్డి

వెంకటగిరి నియోజకవర్గం, ఇంచార్జ్ విసీ సుబ్బరాయుడు(శుభోదయం న్యూస్):



తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం పరిధిలోని పిగిలాం పంచాయతీ కొత్తపాలెం గ్రామం లో కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులు కార్యకర్తలపై చేస్తున్న అరాచకాలు దాడులు అక్రమ కేసులకు దీటుగా వైసిపి డిజిటల్ బుక్ పనిచేస్తుందని బాలాయపల్లి మండలం వైస్సార్సీపీ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి అన్నారు. బుధవారం వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి వైసిపి డిజిటల్ బుక్ పోస్టర్లను వెందోటి. కార్తీక్ రెడ్డి మండల వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ కార్యకర్తలు నాయకులపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు డిజిటల్ బుక్ తీసుకువచ్చారని ఇది నాయకులు కార్యకర్తలకు శ్రీరామరక్షగా పనిచేస్తుందన్నారు. గ్రామాలలో సైతం అధికారులు, కూటమి నాయకులు అన్యాయాలు అక్రమాలకు పాల్పడితే ఫోటోను చిత్రీకరించి ఇందులో అప్లోడ్ చేస్తే రానున్న రోజుల్లో వారు ఎక్కడ ఉన్నా సరే చట్ట ప్రకారం శిక్షించేందుకుచర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని వీటన్నిటిని అధిగమించి నాయకులు కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. నాయకులు కార్యకర్తలు ఎలాంటి భయాలు లేకుండా రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్టుబడుల కోసం పరుగో... పరుగు

**విశాఖపట్టణం :** విశాఖలో అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు జరగనుంది. ప్రతిష్టాత్మకంగా నిర్వహించి ఏపీకి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు, నారా లోకేష్ బృందం సింగపూర్లో పర్యటించింది. అక్కడి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించింది. అయితే తాజాగా విశాఖలో పెట్టుబడుల సదస్సుకు సంబంధించి ఢిల్లీ పర్యటనకు వెళుతున్నారు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్. మధ్యాహ్నంకి ఢిల్లీ చేరుకొని.. ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఐటిసి మౌర్యలో జరిగే సిఐఐ పార్ట్నర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. అక్కడే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తారు. సీఐఐ ఆధ్వర్యంలో విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సుకు తరలిరావాలని కోరనున్నారు.విశాఖ పెట్టుబడుల సదస్సును ఏపీ ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ముందుగానే సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ లో పర్యటించి అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం అయింది. విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సుకు వస్తే ఏపీ ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహాలు అందిస్తామని చెప్పారు సీఎం చంద్రబాబు. అంతకుముందు లండన్ లో పర్యటించారు నారా లోకేష్. అలాగే దావోస్ పర్యటనకు కూడా వెళ్లారు. ఆ సమయంలో కూడా దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యారు. వారితో ప్రత్యేక రోడ్డు షో నిర్వహించారు. వాటి ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. విశాఖ సదస్సుతో భారీగా పెట్టుబడులు తేవాలన్నది ప్రభుత్వ ప్రణాళికగా తెలుస్తోంది.మరోవైపు ఏపీ మంత్రుల బృందం దక్షిణ కొరియాలో పర్యటించింది. విశాఖలో నిర్వహించనున్న పారిశ్రామిక పెట్టుబడుల సదస్సుకు తరలి రావాలని అక్కడి ప్రతినిధులను కోరారు మంత్రులు. మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి తో పాటు సీనియర్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో ఎల్జి కంపెనీ ప్రతినిధులతో మంత్రుల బృందం సమావేశం అయింది. మరోవైపు విద్యుత్తు వస్తువుల తయారీకి సంబంధించి ఎల్ ఎస్ గ్రూప్ కంపెనీ ప్రతినిధులతో కూడా సమావేశం అయింది. మెడికల్, స్మార్ట్ సూట్ తయారీలో అగ్రగామిగా ఉన్న సు ఆల్ సంస్థ చైర్మన్ చిహోంగు లీతో కూడా సమావేశం అయ్యింది మంత్రుల బృందం. వారంతా విశాఖ పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రుల బృందం చెబుతోంది. మొత్తానికైతే విశాఖలో పెట్టుబడుల సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది ఏపీ ప్రభుత్వం. సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మరి ఈ పెట్టుబడుల సదస్సులో ఏ స్థాయిలో.. పరిశ్రమలు ఏర్పాటుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారో చూడాలి.

**క్వాంటం కంప్యూటింగ్ అంతా రెడీ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .. రాష్ట్ర వృద్ధి లక్ష్యాలను, పెట్టుబడుల ఆకర్షణ విధానాలను ఢిల్లీ వేదికగా జరిగిన సదస్సులో పారిశ్రామిక లోకానికి వివరించారు. ఢిల్లీలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు.. ఏపీలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సన్రైజ్ ఆంధ్రప్రదేశ్ డాక్యుమెంటరీని సీఎం చంద్రబాబు ఆవిష్కరించిన తర్వాత మాట్లాడారు. ఆదాయాన్ని సృష్టించడం ద్వారానే ప్రజలకు మెరుగైన సేవలను అందించగలమని పేర్కొన్న చంద్రబాబు.. తద్వారా పేదరికాన్ని సమూలంగా నిర్మూలించగలమని స్పష్టం చేశారు.2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ 8.25 శాతం వృద్ధిరేటును సాధించిందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల్లోనే పలు కీలక విధానాలను తీసుకువచ్చిందని వెల్లడించారు. సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని తేల్చి చెప్పారు. ఏపీ ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్కు మారినట్లు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్లో ఏడోసారి సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించబోతున్నట్లు తెలిపిన చంద్రబాబు.. రాష్ట్రాలను ప్రమోట్ చేయడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి సీఐఐ ఒక శక్తిమంతమైన వేదిక అని వెల్లడించారు.భారత్ నుంచి దావోస్ వెళ్తున్న నాయకుల్లో తాను ముందుంటానని.. సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచ పారిశ్రామికవేత్తలతో తాము సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రాల భాగస్వామ్యం లేకుండా భారత దేశ వృద్ధి సంపూర్ణం కాదని ఈ సందర్భంగా చంద్రబాబు తేల్చి చెప్పారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నినాదంతో తాము ముందుకెళుతున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2.47 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసం 10 నిర్దిష్ట విధానాలను అనుసరిస్తున్నామని చెప్పారు.ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతో కూడిన సమ్మిళిత వృద్ధిరేటు (పీ4 విధానాన్ని) విధానం అమలు చేస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం ఆంధ్రప్రదేశ్కు ఉన్న అతిపెద్ద బలమని.. రాష్ట్రంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# పాపం సుజనా చౌదరి

**విజయవాడ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి హ్యాపీగా లేరని తెలుస్తుంది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో టిక్కెట్లను ఇప్పించిన వ్యక్తి ఇప్పుడు బీజేపీలో టిక్కెట్ కోసం అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఎన్నికల్లో విజయవాడ పార్లమెంటు స్థానాన్ని సుజనా చౌదరి ఆశించారు. కానీ తెలుగుదేశం పార్టీకి పొత్తులో భాగంగా వెళ్లింది. మరొకస్థానమయినా కేటాయిస్తారనుకున్నారు. కానీ చివరకు బీజేపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సుజనా చౌదరిని పరిమితం చేసింది. రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన సుజనా చౌదరి ఇప్పుడు కేవలం పశ్చిమ నియోజకవర్గానికే లిమిట్ కావాల్సివచ్చింది. పార్టీ అధ్యక్ష పదవిని ఆశించినప్పటికీ అది మాధవ్ కు దక్కడంతో ఆయన హతాశులయ్యారు.ఇక బీజేపీ నుంచి రాష్ట్ర మంత్రివర్గంలో తనకు చోటు దక్కుతుందని భావించినప్పటికీ అది కూడా చివరకు దక్కలేదు. నామమాత్రపు ఎమ్మెల్యేగానే ఆయన మిగిలిపోవాల్సి వచ్చింది. గెలిచారు కాబట్టి విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అడపా దడపా పర్యటిస్తున్న సుజనా చౌదరి ఎక్కువ సమయాన్ని హైదరాబాద్ లోనే గడుపుతున్నారని అంటున్నారు. ఆయన ఢిల్లీ ప్రయాణాలు కూడా పెద్దగా చేయడం లేదు.

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన బోయళ్ల నారాయణరెడ్డి, వరికుటి చిరంజీవి.

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



పామూరు మండల మరియు పట్టణ ప్రజలకు దసరా నవరాత్రుల్లో అతి ముఖ్యమైనది దుర్గాష్టమి. మహిషాసురమర్దిని (మహాగౌరి) రూపంలో ఉన్న దుర్గామాత దుష్ట శక్తులను సంహరించి విజయం సాధించిన రోజు గా దుర్గాష్టమి ప్రతీతి. దుర్గాష్టమి నాడు అమ్మవారి ఆశీస్సులు, సకల శుభాలు, రక్షణ పట్టణ ప్రజలకు కలగాలని కోరుకుంటూ అందరికీ దుర్గాష్టమి శుభాకాంక్షలు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



కనిగిరి నియోజకవర్గం కనిగిరి ఏఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కనిగిరి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, వారి కుటుంబ సభ్యులకు, నియోజకవర్గంలోని ప్రజలందరికీ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున పదవరోజు ప్రజలంతా సంతోషముతో పండుగ జరుపుకునే విజయదశమి దసరా పండగ అని తెలిపారు. అదృష్టం, సంపదకు గుర్తుగా వస్తువులను శుభ్రం చేసి వాటిపై ప్రార్థనలు చేస్తూ పూజిస్తారని, తొమ్మిది రోజులు దుర్గాదేవిని వివిధ అలంకార రూపాలలో భక్తులకు దర్శనం ఇచ్చి, దుర్గాదేవి కృపకు భక్తులు పాత్రులవుతారని ఈ విజయదశమి పండుగను నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆనందంతో, అహ్లాదంగా జరుపుకోవాలని దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

## మత్స్యకారులు సమస్య పరిష్కరించే వరకు ఉద్యమం చేస్తాం

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



చీరాల ను కాపాడుకుందామని పిలుపునిచ్చిన జేఏసీ పిలుపుమేరకు బాపట్ల పట్టణంలోని చిలు రోడ్డు సెంటర్ నందు వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించి వినూత నిరసన ప్రదర్శిస్తున్న మత్స్యకారులు. సమస్యను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న మంచి కార్ల జేఏసీ.

## విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన బడే నాయిబ్ రసూల్

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



సి ఎస్ పురం మండల ప్రజలకు విజయదశమి పండుగ సందర్భంగా మండల టిడిపి సీనియర్ నాయకులు షేక్ బడే నాయబ్ రసూల్ (చంద్రపూర్ మహారాష్ట్ర) శుభాకాంక్షలు తెలిపారు. విజయానికి ప్రతీకగా, అన్యాయంపై గెలుపుకు సంకేతంగా విజయదశమిని జరుపుకుంటామని, ప్రతి కుటుంబం చేపట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని, వారి కుటుంబాల్లో ఆనందాలు, సుఖశాంతులు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.

## మత్స్యకారులు సమస్య పరిష్కరించే వరకు ఉద్యమం చేస్తాం

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



చీరాల ను కాపాడుకుందామని పిలుపునిచ్చిన జేఏసీ పిలుపుమేరకు బాపట్ల పట్టణంలోని చిలు రోడ్డు సెంటర్ నందు వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించి వినూత నిరసన ప్రదర్శిస్తున్న మత్స్యకారులు. సమస్యను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న మంచి కార్ల జేఏసీ.

## ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

**ఓదేవలూటి శంకర్, ఏపీ,తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు....**


మార్కాపురం, (శుభోదయం న్యూస్):



ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల తెలుగు ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రజక విద్య సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణల రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా దేవలూటి శంకర్ మాట్లాడుతూ ఆ జగన్మాత ఆశీస్సులతో తెలుగు ప్రజలందరూ సుఖ సంతోషాలు, సిరి సంపదలతో సుఖ సంతోషాలతో ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, కనకదుర్గమ్మ వారి దీవెనలు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## తల్లిపాలు చిన్నారికి అమృతం వంటివి అంగన్వాడి సూపర్వైజర్ పుష్ప

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):




తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవన్నీ ఆరు నెలలపాటు తల్లిపాలు అనే బిడ్డకు ఇవ్వాలని అవి అమృతంతో సమానం విడపనకల్లు అంగన్వాడి సూపర్వైజర్ పుష్ప సూచించారు బుధవారం చీకల గురికి గ్రామంలో పోషణ మహోత్సవంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో తల్లులను ఉద్దేశించి ప్రసంగించారు ముర్రే పాలు పుట్టిన బిడ్డకు అందించాలన్నాలు అనంతరము బైక్ ర్యాలీ నిర్వహించారు

## బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ సభ్యుల ఆయుధ పూజ

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు(శుభోదయం న్యూస్):



విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఇల్లూరు భవన్‌లో బుధవారం ఐదు పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ రాష్ట్ర కో కన్వీనర్ కసాపురం రవి, జిల్లా సంయోజక సురేంద్రబాబు, జిల్లా ధర్మప్రసార ప్రముఖ గద్వాల్ ప్రతాప్, నగర కార్యదర్శి కర్ణం రఘురాం సేవా ప్రముఖ బండి మురళి, సుబ్బయ్య ,వెంకటేష్ ,లక్ష్మీనారాయణ, రాజు విక్రమ్ మహేష్ రవికుమార్ పాల్గొన్నారు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**పాల్గొన్న టిడిపి మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్**

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్ ):




కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం వీరనారాయణ పురం గ్రామంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు శీలం నరసింహ గౌడ్ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు... అదేవిధంగా వారి సమస్యలు తెలుసుకుని అధికారులతో చర్చించడం జరిగింది..

## వైఎస్ఆర్ సీపీ నాయకులకు కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు

**గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి.**

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



పామూరు మండలం వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు మరియు నాయకులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మరియు ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి వారు మాట్లాడుతూ దసరా నవరాత్రులు సందర్భంగా చీకటిపై వెలుగు సాధించిన చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి జరుపుకుంటారు అని ప్రతి ఒక్కరి ఇంట్లో ఈ విజయదశమి ఆనందం నింపాలని ఆయన ఆకాంక్షించారు.

## కనిగిరి నియోజకవర్గం ప్రజానీకానికి విజయదశమి శుభాకాంక్షలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



కనిగిరి నియోజకవర్గ ప్రజలు విజయాయ శుభాయ నిత్యాయై సత్యధర్మరక్షిణ్యై దేవ్యై దుర్గాయై నిత్యం నమో?స్తు విజయదశమ్యై ధర్మంపై అధర్మం, సత్యంపై అసత్యం సాధించిన విజయానికి ప్రతీక అయిన విజయదశమి పర్వదినం సందర్భంగా, కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, మరియు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు ఆయన మాట్లాడుతూ యా దేవీ సర్వభూతేషు శక్తిరూపేణ సంస్తితా నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః దేవి అమ్మవారి కృపతో మీ జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, విజయాలు నిండాలని వారు ఆకాంక్షించారు.

## రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి

కర్నూలు జిల్లా, రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



కర్నూలు రూరల్ మండలం పసుపుల గ్రామంలో రేషన్ కార్డుదారులకు కొడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ రేషన్ పంపిణీలో అనేక మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు . ప్రభుత్వం అందులో భాగంగా స్మార్ట్ కార్డులను అందజేస్తారని.. తెలియజేస్తూ. ఇప్పటి వరకు వేలి ముద్రలు పడక రేషన్ సరుకులు తీసుకోవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారని, ఇప్పుడు వేలి ముద్రలు పడకపోయిన స్మార్ట్ కార్డును స్కాన్ చేసి సరుకులు తీసుకోవచన్నారు.. ఏటీఎం కార్డు తరహాలో ఉండే ఈ స్మార్ట్ కార్డులో కార్డు దారుడి ఫోటోతో పాటు కుటుంబ సభ్యులు , ప్రభుత్వ గుర్తింపు ముద్ర మాత్రమే ఉంటుందని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రమేష్ ,సచివాలయం సిబ్బంది, డీలర్లు, కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

కర్నూలు జిల్లా, రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):



కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలంలో పోలకల్ గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు కేడీసీసీ బ్యాంకు చైర్మన్ డి విష్ణు వర్ధన్ రెడ్డి మరియు కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు ప్రతి నెల ఒకటవ తారీఖున జరగబోయే పెన్షన్ పంపిణీ కార్యక్రమం సి బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బి చిన్న తిమ్మప్ప, అమర్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి చంద్రశేఖర్,సచివాలయం సిబ్బంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తుంది కార్యక్రమం

దోర్నాల మండలం, రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):




ప్రకాశం దోర్నాల మండలంలోని అయినముక్కల గ్రామంలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని రైతులు సాగు చేసిన మిరప పంట ను సందర్శించి మిరప పంటలో రసం పీల్చే పురుగు నివారణ కు వేప గింజల కాషాయం పిచికారీ చేయాలనీ తెలిపారుఅలాగే యూరియా అవుట్ రీచ్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో శివ శైలజ రైతులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా హర్షవర్ధన్ రాజు గారిని కలిసిన. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):




ప్రకాశం జిల్లా హర్షవర్ధన్ రాజు గారిని బుధవారం ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు గారితో కలిసి కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ గారు, దర్శి ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారు,మాజీ మంత్రి వర్యులు మేరుగ నాగార్జున గారు,ఎర్రగొండ పాలెం చంద్ర శేఖర్ గారు,తూమాటి మాధవరావు గారు,మాజీ జూపూడి ప్రభాకర్ గారు ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి గారు,మాజీ లు అన్నా రాంబాబు గారు, కె. పి.నాగార్జున రెడ్డి ,ఒంగోలు ఇంచార్జి చుండూరు రవి గారు, కనిగిరి ఇంఛార్జి దద్దాల నారాయణ గారు సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకరావు మాదిగ గారు,స్టేట్ బూత్ వింగ్ ప్రెసిడెంట్ కాకుమాను రాజశేఖర్ గారు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పథకం

దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):



ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఐనముక్కల గ్రామంలోని బీసీ కాలనీ వీధిలో ఇవాళ ఉదయం టీడీపీ ఉపాధ్యక్షుడు షేక్ మాబ్ సొసైటీ చైర్మన్ టీడీపీ నేత బట్టు సుధాకర్ రెడ్డి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం ప్రజలను అన్ని విధాల ఆదుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాసర్ రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకోటేశ్వర రావు, స్థానిక టీడీపీ నేతలు మాజీ జెడ్పీటీసీ పిచ్చయ్య, దర్శనం చంటి, బాల కృష్ణ రెడ్డి, చెన్నా రెడ్డి, జడి లక్ష్మయ్య, తుమ్మల్, దర్గయ్య, షేక్ మంజూర్, కొప్పుల సుబ్బా రెడ్డి, మౌలలి, రఫీ , ఖాన్, పాల్గొన్నారు

## పామూరు మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):




పామూరు మండల టిడిపి నాయకులకు కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి సాగుతుందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో కనిగిరి అభివృద్ధి జరుగుతుందని మండలంలో ఈ ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఈ దసరా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

త్రిపురాంతకం మండలం, రిపోర్టర్ - గుత్తా మూర్తయ్య (శుభోదయం న్యూస్):



త్రిపురాంతకం మండలంలోని పాత అన్నసముద్రం మరియు మేడపి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. పంట వేసిన ప్రతి రైతు పంటల నమోదు తప్పనిసరిగా చేపించుకోవాలని చెప్పారు. పంట నమోదు చేసుకున్న వారికే ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏదైనా నష్టం వాటిల్లితే ప్రభుత్వం ద్వారా వచ్చే ఇన్పుట్ సబ్సిడీలకు అర్హులని తెలిపారు. పంట నమోదు చేసుకున్న వారికే ధాన్యం కొనుగోలు జరిగిద్ది అని వివరించారు.అలాగే మేడపి గ్రామంలో వరి పొలాలను పరిశీలించటం జరిగింది. వరి పంటలో ఆకు చుట్టూ పురుగు, రసం పీల్చే పురుగులను గమనించారు, ఆకు ముడత యూరియా అధిక మొతాదులో వాడకం వలన సక్రమించినది అని తెలపటం జరిగింది, దీని నివారణకు యూరియా వాడకం తగ్గించమని తెలపటం జరిగినది, యూరియా కు ప్రత్యామ్నాయం గా నానో యూరియా వాడుకోవాలి అని సూచించారు. ఆకు ముడత కు, రసం పీల్చే పురుగు నివారణకు ముందస్తు చర్యగా, కార్టాఫ్ గుళికలు లేదా క్లోఫైరిపాస్ ఐదు మి లీటర్ నీటిలో వేసుకుని పిచికారీ చేసుకున్నట్లు అయితే కొంత వరకు పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చని తెలిపారు, అదే విధంగా మండల వ్యవసాయ అధికారి గారు మాట్లాడుతూ ప్రతి రైతు మోతదు కు మించి ఎరువులు వాడరాదు అని తెలపటం జరిగింది, ఎక్కువ మోతదు లో ఎరువులు వాడటం ద్వారా పురుగుల ఉధృతి ఎక్కువ అయి పంటకు నష్టమే కానీ లాభం చేకూరదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సొరకాయల పి. మురళి, లాలు నాయక్,మరియు గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు

# కొండాపురంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం

**సి బెళగల్ మండల వ్యవసాయ అధికారి**

కర్నూలు జిల్లా, రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):




కర్నూలు జిల్లా సి బెళగల్ మండలంలో కొండాపురం గ్రామంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేర కు సూపర్ జీఎస్టీ , సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ను మండల ప్రత్యేక అధికారి ఎన్ .వి రమణారెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారి, జి మల్లేష్ కుమార్ నిర్వహించారు.ఈ పథకము ద్వారా రైతులకు, వ్యవసాయ రంగంలోని వారికి ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని తెలిజ జేశారు. రైతులకు వ్యవసాయ యాంత్రీకరణలో ట్రాక్టర్లు, ట్రాక్టర్ పరికరములు, తైవాన్స్ స్ప్రేయర్లు, డ్రిప్పు పరికరములు స్ప్రింక్లర్లు,ఉద్యానవన పంటలైన ఆయిల్ పామ్ ,మామిడి, కొబ్బరి వంటి వాటిపై కూడా పాల క్యాన్లు, బయో పెస్టిసైడ్స్, మైక్రో న్యూట్రియన్స్, ఆక్వా కల్చర్ పరికరములు వీటన్నిటిమీద 12 శాతం నుంచి 5 శాతం వరకు జీఎస్టీని తగ్గించిందని వివరించారు. దానితోపాటుగా డ్రోన్స్ మరియు వాటి పరికరములు 13 శాతం నుంచి 5 శాతం కు జీఎస్టీ తగ్గించడమైనది. ఈ నిర్ణయం రైతులకు అదేవిధంగా వ్యవసాయ కూలీలకు ఒక మంచి మెరుగైన జీవన ప్రమాణం అని తెలిపారు. ఈ పథకం రైతులకు మంచి చేయూత నిస్తుందని తెలిపారు. ట్రాక్టర్ల పై గతంలో 12 శాతం నుంచి 5 శాతం వరకు తగ్గించారు. డ్రోన్లపై 18 నుంచి 5% వరకు తగ్గించారు. ముఖ్యంగా ఎరువుల పైన 12 నుంచి 5% వరకు తగ్గించడం జరిగినది. ఈ జి ఎస్ టి తగ్గింపు వ్యవసాయ రంగం మరియు వ్యవసాయ రంగం పైన ఆధారపడే రైతులకు మరియు రైతులు ఉపయోగించే పనిముట్లపై ఈ జి ఎస్ టి ఐదు శాతంగా వర్తించి వారి పంటలకు పెట్టుబడి తక్కువ అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బా రెడ్డి, డి సి టి ఓ, కర్నూలు, మురళీకృష్ణ ఏ సి టి ఓ, కర్నూలు, వ్యవసాయ సిబ్బంది ఏఈవోలు శిరీష, హిమబిందు మరియు విజయలక్ష్మి, అఫ్రీన్ సేంద్రీ వ్యవసాయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియురైతు సోదరులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**

పిడుగురాళ్ల టౌన్, రిపోర్టర్ శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్):





పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారు పాల్గొని, పిడుగురాళ్ల పట్టణంలోని 13వ వార్డు మరియు 14వ వార్డులకు చెందిన వివిధ రకాల పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాసరావు గారు, మున్సిపల్ సిబ్బంది, మరియు సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల పట్టణంలోని వివిధ హెూదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొనటం జరిగింది.

# స్నేహబంధం కోసం మద్దిలేటికి రూ. 50,000 ఆర్థిక సహాయం అందించిన మిత్రులు

నంద్యాల, రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్):




నంద్యాల మండలం పరిధిలోని పెద్ద కొట్టాల గ్రామంలో విషాదం నెలకొంది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈట మద్దిలేటి ఇటీవల మరణించారు. మద్దిలేటి ఆకస్మిక మరణంతో వారి కుటుంబం తీరని దుఃఖంలో మునిగిపోయింది. ఈ క్లిష్ట సమయంలో మద్దిలేటిపై ఉన్న స్నేహబంధాన్ని చాటుకుంటూ, వారి మిత్ర బృందం మానవత్వాన్ని చాటుకున్నారు.మద్దిలేటికి బాల్యం నుంచీ సన్నిహితంగా ఉన్న స్నేహితులు నాగార్జున, మణి, సుప్రియ, ఫాతిమ, నాగమణి, అరుణ్, బ్రహ్మం, వెంకటేష్, శేఖర్, శివ, మాధవ, కోటేష్, ప్రదీప్, సతీష్, రమేష్, విక్రమ్, రాజి, సుబ్బలక్ష్మి, రామేశ్వరి తదితరులు తమ వంతుగా ముందుకు వచ్చారు. వారంతా కలిసి రూ. 50,000 (యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని సేకరించి, మృతుడి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ మొత్తాన్ని నేరుగా మద్దిలేటి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ, మద్దిలేటి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో తమ స్నేహితుడి కుటుంబానికి చేయూతనివ్వడం తమ బాధ్యతగా భావించామని పేర్కొన్నారు. మద్దిలేటి మిత్రుల ఈ ఉదారతను పెద్ద కొట్టాల గ్రామ ప్రజలు అభినందించారు, ఈ సహాయం మృతుడి కుటుంబానికి కొండంత ధైర్యాన్ని ఇస్తుందని తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

**టిడిపి మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి**

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్ ):



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలంలో ఎస్ రామాపురం హరిజనవాడ గ్రామంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసాపెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మరియు అధికారులు పాల్గొన్నారు..

## శ్రీ మహిషాసుర మర్ధిని అలంకారము లో శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారు

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్ ):



బద్వేలు మండలం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్డులో వెలసిన జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమం బద్వేలు. ఈరోజు జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి శ్రీ మహిషాసుర మర్దని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చినది . ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సుబ్బరాయుడు స్వాముల వారుఉదయము నుండే విగ్నేశ్వర పూజ కుంకుమార్చన పూజ. పంచామృతాభిషేకము. నవగ్రహ పూజ నవగ్రహ హెూమము. శ్రీ మహిషాసుర మర్దనీ దేవి కి ఇష్టమైనటువంటి హెూమ కైకర్యములు నిర్వహించడం జరిగింది. భక్తులు ఉదయము నుండే అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు తీసుకొనుట జరిగినది.

## అవ్వ తాతల ముఖాన చిరునవ్వులు

**టిడిపి రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జి**

సిద్ధవటం మండలం, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు సిద్ధవటం మండలం లో నేడు బుధవారం సిద్ధవటం మండలం టక్కోలు గ్రామపంచాయతీలో అక్టోబర్ 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట అసెంబ్లీ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు,అనంతరం చమర్తి మాట్లాడుతూ అవ్వ తాతలకు, వితంతువులకు 4000, వికలాంగులకు 6000, కిడ్నీ కాలేయం తలసేమియా బాధితులకు 10000, పూర్తి అంగవైకల్యం కలిగిన బాధితులకు 15 వేల రూపాయల చొప్పున మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రవేశపెట్టడం జరిగినది. త్వరలో కూటమి ప్రభుత్వం కొత్త పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, ముఖ్య నాయకులు మల్లు వెంకటసుబ్బారెడ్డి, నాగభూషణం నాయుడు, రాజశేఖర్ యాదవ్, తహసిల్దార్ ఆకుల తిరుమల బాబు, టక్కోలు గ్రామస్తులు కార్యకర్తలు మహిళలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ్ రెడ్డి**

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన పర్వదినం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బద్వేల్ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారి శుభాకాంక్షలు తెలియజేశారు విజయదశమి పండుగ దుర్మార్గంపై ధర్మం సాధించిన మహావిజయానికి ప్రతీకగా నిలుస్తుందని నల్లేరు విశ్వనాథ రెడ్డి పేర్కొన్నారు. శక్తి స్వరూపిణి దుర్గాదేవి మహిషాసురునిపై సాధించిన ఘనవిజయం ఈ పర్వదినానికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. విజయదశమి అంటే కేవలం పురాణగాథ కాదు, ప్రతి ఒక్కరికీ చెడుపై ధర్మం, దుష్టశక్తులపై శక్తి సాధించే సందేశాన్ని అందించే పవిత్ర దినం" అని ఆయన చెప్పారు. ప్రజలు తమ జీవితాల్లో ఎదురయ్యే ప్రతికూలతలను ధైర్యంగా ఎదుర్కొని విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ పర్వదినం భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటూ, సమాజంలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించాలని కోరారు. ఈ దసరా పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, రైతులకు పంటలు బాగా పండాలని, ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని విశ్వనాథ రెడ్డి ఆకాంక్షించారు..

# శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి నీ దర్శించుకున్న ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ రితీష్ రెడ్డి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):



బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరుగుతున్న శరన్నవ రాత్రుల మహోత్సవాల సందర్భంగా బుధవారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితిష్ రెడ్డి దర్శించుకున్నారు. వీరికి అమ్మవారి శాల అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ బాబు, కార్యదర్శి సుంకు సురేష్ బాబు, కోశాధికారి దుగ్గి శెట్టి వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షులు యాదాళ వెంకటసుబ్బయ్య పూర్ణకుంభంతో మేళ్ల తాళాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఘనంగా శాలువాతో సన్మానించారు. అలాగే చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి మైదుకూరు మార్కెట్ యాడ్ చైర్మన్ ఏపీ రవీంద్రాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల నాయకులు పోలిరెడ్డి, సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి, తెలుగుదేశం నాయకులు పూజ శివయ్య యాదవ్, మేకల సుధాకర్, శీలం నరసింహ గౌడ్, అమ్మవారి శాల యువజన కమిటీ దుగ్గిశెట్టి గురవయ్య, మాకం సుధాకర్ తదితరులు ఉన్నారు.

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పైన రైతులకు అవగాహన కార్యక్రమం

బద్వేల్, గోపవరం మండలం/ రిపోర్టర్ నాగేంద్ర (శుభోదయం న్యూస్):



బద్వేల్ వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య బుధవారం నాడు గోపవరం లోని స్థానిక రైతు సేవకేంద్రం లో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన అధికారుల ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి మరియు సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక వ్యవసాయ శాఖ ఏడి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ప్రత్యేక చొరవతో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు ఉపయోగించే వివిధ రకాల వస్తువులు మరియు పనిముట్లపై గతంలో ఉన్న 13% జీఎస్టీ నుంచి ప్రస్తుతం 5 శాతానికి తగ్గించడం జరిగింది ఇందులో ముఖ్యంగా వ్యవసాయ ట్రాక్టర్లు ,వ్యవసాయ యంత్రాలు, డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లు అదేవిధంగా పరికరాలు మరియు పాల క్యాన్లు ,12 రకాల బయో పెస్టిసైడ్స్, పంటకోత మిషన్లు మొదలగు వాటిపైన సుమారు 7% జిఎస్టి తగ్గించడం వలన రైతాంగానికి ఎంతగానో లాభదాయకంగా ఉంటుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో స్థానిక జిఎస్టి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ యం విజయలక్ష్మి దేవి మాట్లాడుతూ వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన వివిధ రకాల వస్తువులు వాటిపైన విధించే జీఎస్టీ వివరాలు మరియు తగ్గించిన జిఎస్టి ప్రకారం రైతులకు లబ్ధి చేకూరే వివిధ రకాల సమాచారాన్ని క్లుప్తంగా రైతులకు వివరించారు ప్రస్తుతం తగ్గిన జిఎస్టి ప్రకారం కొనుగోలు చేయాలని ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే జీఎస్టీ అధికారులను సంప్రదించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు రైతాంగానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు..అదేవిధంగా స్థానిక మండల వ్యవసాయ అధికారి విజయరావు మాట్లాడుతూ సూపర్ జిఎస్టి- సూపర్ సేవింగ్స్ పైన మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను రైతులకు చేర్చే దిశగా పూర్తి అవగాహన కార్యక్రమాల ద్వారా చర్యలు తీసుకుంటామని సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించి వారు కొనుగోలు చేసే సామర్థ్యం పెంచే దిశగా మరియు అధిక దిగుబడులు సాధించే దిశగా రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచి వారి ఆదాయం పెరిగే దిశగా అవగాహన కల్పిస్తామని రైతులను ఉద్దేశించి తెలిపారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో వ్యవసాయ ట్రాక్టర్లు మరియు వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు వాటి ధరలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎస్టి ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, శ్రీనివాసులు, రాచాయపేట సర్పంచ్ నాగేంద్ర, వ్యవసాయ విస్తరణ అధికారిఓబయ్య, విజయ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, స్థానిక నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యమా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా మట్టితో కప్పివేసిన బ్రిడ్జి

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):





బ్రహ్మంగారిమఠం మండలం చౌదరివారిపల్లె దగ్గర బ్రిడ్జిని నాసిరకంగా నిర్మాణం చేశారని అక్కడి ప్రజలు తెలిపారు.. బుధవారం చౌదరివారిపల్లె బ్రిడ్జిని అక్కడ టిడిపి నాయకులు పరిశీలించడం జరిగింది.. ఈ సందర్భంగా అక్కడ ప్రజలు మాట్లాడుతూ చౌదరి వారి పల్లి నుండి అంగంపల్లి పోయే దారిలో బ్రిడ్జి కూలిపోయింది. దీనికి ఆర్ అండ్ బి అధికారులు పైపులు వేసి నాసిరకమైన ఇసుక సిమెంట్ ఉపయోగించి బ్రిడ్జిని నిర్మించడం జరిగింది.. బ్రిడ్జిని నిర్మించిన కొన్ని రోజులకే నెర్రెలు భారీ పగుళ్లు రావడం జరిగింది. ఈ బ్రిడ్జి పైన అధిక బరువు ఉన్న వాహనాలు వెళ్ళవు.. చిన్న చిన్న వాహనాలు వెళ్తేనే బ్రిడ్జి ఈ విధంగా కూలిపోయిందంటే ఆర్ అండ్ బి అధికారులు ఎంత నాణ్యతగా నిర్మించారో తెలుస్తుందని ప్రజలు అన్నారు.. ఈ బ్రిడ్జి నిర్మాణానికి మా ప్రియతమ నేత పుట్టా సుధాకర్ యాదవ్ సహాయ సహకారాలతో మూడు లక్షల 50 వేల రూపాయలను మంజూరు చేశారు... కానీ అక్కడ ప్రజలు ఇంత డబ్బుఎలా ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. వీటిపై తక్షణమే జిల్లా అధికారులు స్పందించి కఠినమైన చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు...

# రేషన్ షాపు ప్రారంభోత్సవం

**రాజంపేట తెదేపా ఇన్చార్జి**

సిద్ధవటం మండలం, విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్):



మండల పరిధిలోని తక్కువలు గ్రామంలో బుధవారం రాజంపేట నియోజకవర్గం తెదేపా ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు రేషన్ షాపును ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గ్రామంలోని ప్రజలందరూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు, అలాగే స్మార్ట్ రేషన్ కార్డులను కూడా పంపిణీ చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతా మన్నారు. ముందుగా తక్కువలు ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు విద్యుత్ సంస్కరణల ఆదాయంలో నంబర్ వన్ గా నిలబడడంతో ప్రజలకు చార్జీలు తగ్గించిన ఘనత మన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి దక్కిందన్నారు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్యలో ఎన్నో మార్పులు చేసి మెగా డీఎస్సీ అతి తక్కువ కాలంలోనే పూర్తి చేసిన ఘనత మన యువ నాయకులు నారా లోకేష్ గారికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగమణి రెడ్డి తెదేపా నాయకులు కార్యకర్తలు ఒంటిమిట్ట సీఐ బాబు తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు అధికారులు, అనధికారులు, పాల్గొన్నారు

## ఎన్టీఆర్ పెన్షన్లు పంపిణీ

సిద్ధవటం మండలం, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



మండల పరిధిలోని జంగాలపల్లె గ్రామపంచాయతీ కమ్మ పాలెం గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెదేపా మండల క్లస్టర్ ఇన్చార్జి దారపునేని దశరధ రామానాయుడు, చేతుల మీదుగా అర్హులకు పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే జంగాలపల్లి, వెలుగుపల్లి గ్రామంలో కూడా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకి పాల్గొన్నారు.

## లింగసముద్రం మండలం లో పింఛన్ల పంపిణి కార్యక్రమం

లింగసముద్రం మండలం, రిపోర్టర్ కె సురేష్(శుభోదయం న్యూస్):



లింగసముద్రం గ్రామపంచాయతీ ఎర్ర రెడ్డి పాలెం గ్రామపంచాయతీ మరియు పెంట్రాల నందు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం . గ్రామ పార్టీ అధ్యక్షులు గాలంకి ప్రసాదు మరియు కిలారి కొండయ్య పంచాయతీ కార్యదర్శి మాధవ పాల్గొన్నారు మా ప్రభుత్వం లో ప్రతీ నెల ఒకటవ తారీఖున పింఛన్ల పంపిణి చేస్తునమని తెలిపారు.కార్యక్రమాన్ని ఎంపీడీవో అండ్ డిప్యూటీ ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు పర్యవేక్షించినారు

## ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి**

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



పామూరు మండల ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గామాత భువన బ్రహ్మాండాలకు ఆరాధ్య దేవత అపరజిత దేవిగా భక్తులు ఆరాధిస్తారని, దుర్గతులను నివారించే పరాశక్తి దుర్గాదేవిగా రాక్షసుడిని అమ్మవారు సంహరించినట్లు పురాణాలు చెబుతాయని ఆకుపాటి వెంకటేష్ అన్నారు. పంచ ప్రకృతి మహా స్వరూపంలో మొదటిది దుర్గ రూపాన్ని బవ బంధాలతో చిక్కుకున్న మానవుని అనుగ్రహించి మోక్షాన్ని ప్రసాదించే దుర్గామాత కోటి సూర్య ప్రబాలతో తెలుగొందే అమ్మవారిని అర్జిస్తే శత్రు పీడనం తొలగిపోయి సర్వత్ర విజయం వస్తుంది అని అందుకే దసరా పండగను విజయదశమిగా జరుపుకుంటారు అని అన్నారు

## విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన అంచూరి వెంకటరెడ్డి.

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



పామూరు పట్టణ టిడిపి నాయకులకు మరియు కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకుడు అంచురి వెంకటరెడ్డి ఆయన మాట్లాడుతూ పంచ ప్రకృతి మహా రూపంలో అమ్మవారు కొలువున్నారు అని తొమ్మిది రోజులు అంగరంగ వైభవం గా అమ్మవారిని పూజిస్తూ విజయదశమి మనము జరుపుకుంటున్నామని మండలంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# సూపర్ జీయస్టీ - ఆర్థిక ప్రగతికి ఊతం

**డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి**

శ్రీకాళహస్తి, రిపోర్టర్ కాపు(శుభోదయం న్యూస్):

ఎన్డీయే ప్రభుత్వ సూపర్ జీఎస్టీ పన్ను తగ్గించడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు రూ.15,000 వరకు నెలవారీ ఖర్చు తగ్గుతూ ఆర్థిక ప్రగతికి ఊతం ఇస్తుందని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన జీయస్టీ సంస్కరణల ఫలితంగా పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి ఏమేరకు లబ్ది చేకూరుతుందో తెలియ పరచడానికి సియం చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఈరోజు స్థానిక పూసల వీధి కూడలిలో బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.గతంలో 4 శ్లాబుల్లో జీఎస్టీ ఉండగా ఇప్పుడు వాటిని రెండే శ్లాబులకు కుదించారని, దీంతోపాటే పేద, మధ్య తరగతి ప్రజలకు అవసరమైన వస్తువులపై 18, 12 శాతం పన్నును ఏకంగా 5 శాతానికి తగ్గించడం, అలాగే కొన్ని వస్తువులపై పన్నును సున్నా చేయడంతో ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువుల ధరలు భారీగా తగ్గి,దేశంలో పండుగ ఆనందం రెట్టింపు అయ్యిందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ జీయస్టీ 2.0 సంస్కరణలతో పన్నులు భారీగా తగ్గి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు స్థూలంగా ఏటా 8,000 కోట్ల రూపాయలు ఆదా అవుతుందని హర్షం వ్యక్తం చేశారు.జీఎస్టీ రేట్ల తగ్గింపుతో దేశ ఆర్థిక వ్యవస్థలో




ఒక కొత్త ఉత్సాహం ఉరకలు వేస్తోందని, జీఎస్టీ రేట్లు తగ్గిన తొలిరోజైన సెప్టెంబర్ 22న ఏకంగా రూ.11 లక్షల కోట్ల విలువైన డిజిటల్ లావాదేవీలు నమోదవ్వడం, ఒకవైపు జీఎస్టీ తగ్గింపుతో ధరలు దిగిరావడం... మరోవైపు పండుగల సీజన్ కావడంతో సామాన్యులు తమ ఇంటికి పెద్ద స్క్రీన్ గల టీవీలు,ఏసీ లను ఆనందోత్సాహాలతో కొనుక్కుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి,తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా మణి సంజాకుల మురళీకృష్ణ,గాజుల భగత్,గంగనపల్లి రమేష్, కృష్ణమూర్తి భాస్కర్ కిరణ్ కాలేషా,ముని తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిది చెక్కు పంపిణీ

**కనిగిరి వాణిజ్య విభాగ అధ్యక్షులు పందిటి హరీష్.**

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహరెడ్డి అదేశాలమేరకు పామూరు గ్రామ నివాసి పబ్బతి రమేష్ కి "ముఖ్యమంత్రి సహాయనిధి" చెక్కును, టిడిపి కనిగిరి వాణిజ్య విభాగం అధ్యక్షుడు పందిటి హరీష్ అందజేశారు, పబ్బతి రమేష్ మరియు వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, కనిగిరి నియోజకవర్గ శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. టీడీపీ పార్టీ ఎల్లప్పుడు పేదల పక్షాన నిలిచే గొప్ప పార్టీ అని ఉగ్ర నరసింహారెడ్డి గారికి భగవంతుని ఆశీర్వాదం ఎల్లప్పుడు కలగాలని మరింత మందికి ప్రజాసేవ చేయాలనీ మనస్ఫూర్తిగా కోరుకున్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సోమిశెట్టి శ్రీను, సోమిశెట్టి లక్ష్మినారాయణ, గుబ్బా అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాం



**డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్**

నంద్యాల, రిపోర్టర్ మోహన్(శుభోదయం న్యూస్ ):

ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ జి నారాయణస్వామి ని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ సభ్యులతో కలసి డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను, కర్నూలు ఉమ్మడి జిల్లాలో ఉన్న దివ్యాంగుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.. డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వికలాంగుల చట్టం 2016 సెక్షన్ 51(2) గుర్తింపు పొందిన సర్టిఫికెట్ ను కర్నూలు ఉమ్మడి జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి రయిస్ ఫాతిమా దివ్యాంగులకు సేవలు అందించుటకు కేటాయించారు. ఆ సర్టిఫికెట్ను వికలాంగుల సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ జి నారాయణస్వామి చేతుల మీదుగా కమిటీ సభ్యులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్. డిజేబుల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జహీరుద్దీన్, సమాజ సేవకులు శ్రీ నారాయణ. నంద్యాల జిల్లా హ్యూమన్ రైట్స్ యాంటీ కరెక్షన్ ఉమెన్ వింగ్ చైర్మన్ వహీదా సభ్యులు ఎల్లయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సేవలను ప్రశంసించిన ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా దెందులూరు మండలం గోపన్నపాలెం లోని ప్రభుత్వ వ్యాయామ కళాశాల ప్రాంగణంలో జరిగిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికార యంత్రాంగం, రైతుల భాగస్వామ్యంతో ఆద్యంతం ఎంతో పండుగ వాతావరణం లో కొనసాగింది.కేంద్ర ప్రభుత్వం సవరించిన జిఎస్టి విధానం వల్ల అన్ని రంగాల ప్రజలకు ఎంతగానో మేలు కలుగుతుందని ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలిపారు.జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి మాట్లాడుతూ.జీఎస్టీ సవరణ వల్ల అన్ని రంగాల ప్రజలకు ఏ విధంగా లబ్ధి జరుగుతుందని అంశాలపై ప్రతివారం ఒక ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. అలాగే,పీపుల్స్ వాయిస్ గా ప్రజల కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే మన చింతమనేని ప్రభాకర్ దెందులూరు నియోజకవర్గం లో ఏ కార్యక్రమం చేపట్టినా కూడా ఏదో నామమాత్రంగా కాకుండా ఎంతో చిత్తశుద్ధితో నిబద్ధతతో కార్యక్రమాలు నిర్వహించే నాయకుడు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు నియోజకవర్గంలో ఏ కార్యక్రమం జరిగిన ఒక పండుగ వాతావరణం లాగా నాకు తలపిస్తుంది అందుకే దెందులూరు నియోజకవర్గం లో కార్యక్రమాల్లో పాల్గొనడం నాకు ఎంతో ప్రతిసారి ఎంతో ఆనందాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభా కర్ కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను అంటూ



ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వీ ప్రశంసలు కురిపించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మనకు మన కుటుంబాలకు మేలు జరగాలని పేస్టు బ్రష్ నుంచి ఎన్నో నిత్యవసరాలపై జిఎస్టి ద్వారా రేట్లు తగ్గించబడ్డాయి... అని చెప్పడానికి లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో రైతులకు డ్రిప్పు గానీ స్ప్రింక్లర్లు గాని ఇవ్వలేదని, కానీ కూటమి ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ వెనుకబడిన వర్గాలకు ఉచితంగా ఇస్తుందని, అదేవిధంగా నీటిని ఆదా చేస్తూ తేమ శాతం పెరగకుండా మొక్కకు ఎంతవరకు నీరు అవసరం అంతవరకు ఇచ్చే విధంగా డిజైన్ చేసి అత్యాధునిక టెక్నాలజీతో దీన్ని సాగు చేసెల మరింతగా డిజన్ చేస్తున్నామని ఇంకా చేయవలసిన అవసరం ఎంతో ఉందని అన్నారు. రైతులు ఈరోజు ఎంతో ఆనందంగా ఉన్నారు అంటే దానికి కారణం స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు గారు అని అన్నారు.ఎన్ని జన్మలెత్తినా కూడా రైతాంగం ఆయన పేరును ముఖ్యంగా ఆయిల్ పాము రైతాంగం ఆయన పేరును మరిచిపోకూడదని తెలిపారు.

## ప్రభుత్వంలో ప్రతి ఒక్క ఇంట దసరా పండగ

**ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన నల్లబోతుల వెంకటేశ్వర్లు**

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



పామూరు మండలం ఇన్నిమెర్ల గ్రామంలో గురువారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదును పంపిణీ చేసిన గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు ఆయన మాట్లాడుతూ దసరాకు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉంది అని గ్రామ ప్రజలు విజయదశమి ముందే జరుపుకుంటున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిద్ధమూర్తి మల్లికార్జున రెడ్డి, సచివాలయం సిబ్బంది, పింఛన్దారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన పామూరు మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



పామూరు పట్టణ బూత్ నెంబర్ 267 లో కనిగిరి శాసనసభ్యులు ముక్క ఉగ్రనరసింహ రెడ్డి ఆదేశాల మేరకు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేసిన మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు అమీర్ బాబు, ఉపాధ్యక్షులు కోటి రెడ్డి, మోబినా మౌలాలి, ఖాజామొహిద్దీన్, మెంబెర్స్ హరిత, ప్రభావతి, వాణి, సచివాలయ సిబ్బంది సమీనా పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తు బరువు చూడాలి సూపర్వైజర్ పద్మావతి

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు( శుభోదయం న్యూస్):



అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఎత్తు బరువు చూడాలని సూపర్వైజర్ పద్మావతి సూచించారు బుధవారం పట్టణంలోని అంగన్వాడీ కేంద్రంలో ఆమె తనిఖీ చేసి పిల్లలకు తల్లిపాలు తల్లులు ఇవ్వాలని సూచించారు ఆరు నెలల వరకు తల్లిపాలనే ఇస్తే రోగనిరోధక శక్తి పిల్లలు ఏర్పడుతుందని పేర్కొన్నారు

## విజయదశమి శుభాకాంక్షలు

**ఉప సర్పంచ్ యాదాల సాయికిరణ్, ఇర్రి కృష్ణారెడ్డి.**

పామూరు మండలం, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):



పామూరు తన ప్రజలకు మరియు మిత్రులకు శ్రేయోభిలాషులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన పామూరు ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్ మరియు వార్డ్ మెంబర్ ఇర్రి కృష్ణారెడ్డి. వారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే విజయదశమి పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అందరికీ ప్రతి పనిలో విజయం చేకూరాలని ముగ్గురమ్మల మూలపుటమ్మ అనుగ్రహం కోసం నవరాత్రులతో తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో దుర్గ మాతను పూజిస్తారని తెలిపారు మంచి దుష్టశక్తులపై దైవశక్తులకు విజయానికి ప్రత్యేకగా జరుపుకునే పండుగ విజయదశమి పండగ అని వారు అన్నారు.

## రెండో దశ నీట్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల

**హైదరాబాద్ :** తెలంగాణలో రెండో దశ ఎంబీబీఎస్, బీడీఎస్‌లో ప్రవేశాల కోసం ఎదురు చూస్తున్న వాళ్లకు గుడ్ న్యూస్. ఇప్పటికే తమకు కావాల్సిన కాలేజీలో సీట్లను ఎంపిక చేసుకున్న విద్యార్థులు వాటి ఫలితాల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. వారి ఎదురు చూపులకు తగ్గట్టుగానే కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆ రెండో దశ సీట్ల కేటాయింపు వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టింది.




## థియేటర్‌లో ఆదరణ లేదు.. ఓటీటీలో మాత్రం ఘాటికి మంచి రెస్పాన్స్ !

సీనియర్ నటి అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'ఘాటి' రీసెంట్‌గా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్‌కు వచ్చింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి రూపొందించిన ఈ యాక్షన్ డ్రామా సినిమాపై విడుదలకు ముందు భారీ అంచనాలు ఏర్పడినప్పటికీ, విడుదల తర్వాత మాత్రం ప్రేక్షకుల్లో మిక్స్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అనుష్క శెట్టి ఓ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. ఆమె ఎమోషనల్ సీన్స్‌లో చూపిన నటనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. ముఖ్యంగా ఒక పూజా సీన్ ఆమె కెరీర్‌లో హైలైట్‌గా నిలిచిందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు ఆమె పెర్ఫార్మెన్స్‌ను "సలార్", "కేజీఎఫ్" లెవెల్‌కి పోల్చుతూ ప్రశంసించారు. అయితే అనుష్క నటన ఎంతగానో మెప్పించినా, సినిమా కథ, స్క్రీన్‌ప్లే మాత్రం ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయాయి. పేసింగ్ నెమ్మదిగా ఉందని,ఇంటర్వెల్ వరకూ కథ సాగదీసినట్టుంది అని, కొన్ని యాక్షన్ సీన్స్ పండించలేకపోయాని చెప్పుకొస్తున్నారు. సినిమాలో కూడా కొత్తదనం లేదని, స్లోగా కథ నడిచినట్టు అనిపించిందని ప్రేక్షకుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని సీన్లు రిపిటేటివ్‌గా అనిపించాయని కూడా విమర్శలు వచ్చాయి. కొన్నిచోట్ల విజువల్స్ ఆకట్టుకున్నటికీ, పూర్తిగా ప్రభావితం చేయలేకపోయాయి. బీజీఎం కొన్ని సీన్లలో బాగున్నా, ఎమోషనల్ కంటెంట్‌ను బలంగా తీసుకురాలేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మొత్తంగా సినిమా థియేటర్స్‌లో అంతగా అలరించలేకపోయింది. సెప్టెంబర్ 26 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న ఘాటి నంబర్ వన్ ట్రెండింగ్ లో దూసుకుపోతున్నట్టుగా తెలుస్తుంది. 40 కోట్ల బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించారు. క్రిష్–అనుష్క కాంబినేషన్‌లో వచ్చిన సినిమా కాబట్టి హోప్స్ భారీగానే పెట్టుకున్నారు. కాని మూవీ చూశాక ప్రేక్షకులు అంతగా సంతృప్తి చెందలేదు.



## ఆమె లేకపోతే ఇదంతా నా వల్ల అయ్యేదే కాదు : హీరో అజిత్

కోలీవుడ్‌లో నటుడు అజిత్ రూటే సపరేట్ అని చాలాసార్లు చెప్పుకున్నాం. ఆయన లోకమే వేరు. అజిత్ ది చాలా క్రియేటివ్ మైండ్. మొదటి నుంచి నటనపై దష్టి సారించి అగ్ర కథానాయకుడిగా ఎదిగారు. ఆ మధ్య ఒక ప్రముఖ విశ్వవిద్యాలయం విద్యార్థులకు హెలీకాప్టర్ టెస్ట్ పైలెట్ గానూ,ఎడ్వైజర్ గానూ వ్యవహరించారు. ఆ తరువాత గన్ షూటింగ్ పోటీల్లోనూ పాల్గొన్నారు. ఆ తరువాత బైక్ రేసుల్లోనూ పాల్గొన్నారు. ఇటీవల అంతర్జాతీయ స్థాయి కారు రేసుల్లోను పాల్గొంటూ పతకాలను సాధిస్తున్నారు. అజిత్ కుమార్ రేసింగ్ పేరుతో సొంతంగా పందెం పోటీలు సంస్థను ప్రారంభించారు. అలా తన రేస్ టీమ్‌తో ఇప్పటికే దుబాయి, బెల్జియం వంటి దేశాల్లో కార్ రేస్సుల్లో పోటీ చేసి తృతీయ స్థాయి పతకాలను గెలిచారు. తాజాగా శని, ఆదివారాల్లో స్పెయిన్‌లో జరిగిన కార్ రేస్సుల్లో పాల్గొని మరోసారి కాంస్య పతాకాన్ని గెలిచారు. కాగా ఈయన తాజాగా కథానాయకుడిగా నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. దీంతో త్వరలో కొత్త చిత్రానికి రెడీ అవుతున్నారు. ఇది అజిత్ నటించే 64వ చిత్రం అవుతుంది. ఈ సందర్భంగా అజిత్ ఒక భేటీలో పేర్కొంటూ తన తదుపరి కార్ రేస్ పోటిలో ఇండియన్ సినిమాను ప్రమోట్ చేయనున్నారని తెలిపారు. అలా తన కారుపై ఇండియా సినిమా లోగో ను పొందుపరచనున్నట్లు చెప్పారు. తన భార్య శాలిని గురించి పేర్కొంటూ ఆమె ఎన్నో బాధ్యతలను నిర్వహిస్తోందని చెప్పారు. ఆమె సహకారం లేకపోతే ఇదంతా చేయడం తన వల్ల అయ్యేది కాదన్నారు. తాను లేనప్పుడు ఇల్లు, పిల్లల బాధ్యతలు తానే చూసుకుంటోందని చెప్పారు. తాను పిల్లల్ని చూడడం కూడా అరుదైపోయిందన్నారు. మీరు ఇష్టమైనది చేయాలనుకుంటే కొన్ని సమయాల్లో కొన్ని త్యాగం చేయక తప్పదన్నారు. తాను కొడుకు ఆద్విక్ కూడా బైక్ రేసీలంటే ఇష్టమే నన్నారు. తన గో కార్డింగ్ ప్రారంభించారని, అయితే అందులో ఇంకా పూర్తి శ్రద్ధ పెట్టలేదని పేర్కొన్నారు. సినిమా అయినా, రేసులు అయినా తన భావాలను పిల్లలపై బలవంతంగా రుద్దనన్నారు. వారు ఏం చేయాలనుకుంటారో అందుకు తన మద్దతు ఉంటుందని అజిత్ స్పష్టం చేశారు.




## విష్ణు విశాల్ నుంచి మరో క్రేజీ థ్రిల్లర్.. 'ఆర్యన్' టీజర్ విడుదల

ప్రముఖ తమిళ నటుడు విష్ణు విశాల్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ చిత్రం 'ఆర్యన్'. ప్రవీణ్ కె దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈ సినిమా టీజర్‌ను మంగళవారం విడుదల చేశారు. 'ఆర్యన్' టీజర్.. ఒక హత్య కేసు దర్యాప్తు నేపథ్యంలో మొదలయ్యే డార్క్ ఇంటెన్స్ ప్రపంచాన్ని పరిచయం చేస్తూ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. విష్ణు విశాల్ ఇందులో శక్తివంతమైన పోలీస్ అధికారి పాత్రలో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన గతంలో నటించిన సంచలన థ్రిల్లర్ 'రాట్ససన్' తర్వాత మరోసారి పవర్‌ఫుల్ పోలీస్‌గా కనిపించనుండటంతో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. విష్ణు విశాల్‌తో పాటు సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు జిబ్రాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని శుభ్ర, ఆర్యన్ రమేష్, విష్ణు విశాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

## మన శంకరవరప్రసాద్ గారు: శశిరేఖ అందాన్ని చూశారా?

మెగాస్టార్ చిరంజీవి కొణిదెల హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ మన శంకరవరప్రసాద్‌గారు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో నయనతార కథానాయికగా నటిస్తోంది. ఈ మధ్యే చిరు-నయనతార కాంబినేషన్‌లో ఓ సాంగ్ షూటింగ్ కూడా పూర్తయింది. తాజాగా ఈ మూవీ నుంచి నయనతార ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశారు. ఆమె పాత్ర పేరును శశిరేఖగా పరిచయం చేశారు.

పసుపురంగు చీరలో, కొప్పున పూలెట్టుకుని, చేతిలో ఓ గొడుగు పట్టుకుని ముసిముసి నవ్వులు నవ్వుతోంది నయన్. రేపు (అక్టోబర్ 2న) దసరా కానుకగా ఓ సర్‌ప్రైజ్ ఉంటుందన్నారు. అంటే మూవీ నుంచి ఏదైనా గ్లింప్స్ విడుదల చేసే అవకాశం ఉండొచ్చన్నమాట! ఇక ఈ చిత్రాన్ని అర్చన సమర్పణలో సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదలవుతోంది.






## ధనుష్ 'తేరే ఇష్క్ మే' టీజర్ విడుదల

తనకు బాలీవుడ్‌లో రాన్‌జానా వంటి సూపర్ హిట్‌ని అందించిన దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్‌తో ధనుష్ ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'తేరే ఇష్క్ మే' అంటూ రాబోతున్న ఈ సినిమాలో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ అధికారిగా కనిపించబోతున్నాడు. ఈ సినిమాలో కృతి సనన్ కథానాయికగా నటించబోతుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం హిందీతో పాటు తమిళంలో నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. ధనుష్ ప్రేమలో మోసపోయిన వ్యక్తిగా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. నా తండ్రిని దహనం చేయడానికి బనారస్ (కాశీ) వెళ్లాను. అప్పుడే నీకోసం కొంత పవిత్ర గంగాజలం తేవాలి అనుకున్నాను. నువ్వు కోత్త జీవితం ప్రారంభించబోతున్నావు కదా. కనీసం నీ పాత పాపలను కడుక్కో. అంటూ కృతితో ధనుష్ చెప్పే డైలాగ్ టీజర్‌కే హైలైట్‌గా నిలిచింది. ఈ సినిమాకు హిమాన్షు శర్మ, నీరజ్ యాదవ్ కథను అందిస్తుండగా.. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నాడు. భుషణ్ కుమార్, కృష్ణ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.